సర్క్యులర్ సంఖ్య 6/2023/SP/AP తే22-01-2023ది

# 108 సార్లు శ్రీ సత్యసాయి గాయత్రి తండూలార్చన: 05-02-2023 ఆదివారం నాడు

ఆత్మీయ సాయి సోదర సోదరీమణులందరికీ సాయిరాం !

స్వామి వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ప్రతి సంవత్సరం మనము జరుపుకొంటున్న 108 సార్లు సాయి గాయత్రి తండూలార్చన కార్యక్రమమును 05-02-2023 ఆదివారం నాడు ఎప్పటి మాదిరిగానే నిర్వహించుకొనవలసివున్నది. 05-02-2023 ఆదివారం నాడు ఉదయం గం.10-00 ని.ల కు ఖచ్చితంగా మీ మీ సమితులలో/ భజనమండలులలో కన్వీనర్లు / విద్యా విభాగ సమన్వయకర్తలు / జిల్లా విద్యా విభాగ సమన్వయకర్తల ఆధ్వర్యంలో నిర్వహించవలెను.

## రాష్ట్ర స్థాయిలో అందరూ ఒకే సమయంలో జరుపవలెను.

సూచనలు :

- బాలవికాస్ విద్యార్థులకు, పూర్వవిద్యార్థులకు, సమితి/ భజన మండలి సభ్యులకు మరియు బాలవికాస్ విద్యార్థుల తల్లిదండ్రులకు ముందుగా సమాచారం తెలియజేయాలి.
- వస్త్ర ధారణ : అందరు తెల్లటి దుస్తులు ధరించవలెను.
- వీలైనచో బాలవికాస్ పిల్లలు తమ తల్లిదండ్రుల అనుమతితో కొంత మోతాదులో బియ్యమును తీసుకొనిరమ్మని ( గురువులు కిలో/ అరకిలో మోతాదు తెలపాలి) తెలియజేయండి.
- సమితి/భజనమండలి/ బాలవికాస్ కేంద్రములలో గురువులు బియ్యమును ఏర్పాటు చేయవలెను. ఒకవేళ ఎవరైనా పిల్లలు తీసుకొని రాలేనిచో వారికి ఉపయోగపడతాయి.
- సమితి /భజనమండలి / బాలవికాస్ కేంద్రములను / పాఠశాలలను మీ మీ ప్రాంతీయ అనుకూల్యమును బట్టి కోవిడ్ నిబంధనలను పాటిస్తూ ఈ తండూలార్చనకు వేదికగా ఏర్పాటు చేసుకోవలెను. అవసరమైనచో వాటర్ బాటిల్స్, సానిటైజర్లు పిల్లలు తెచ్చుకొనునట్లు చూడవలెను. అలాగే మాస్కులు ధరించేలా చూడాలి.
- కార్యక్రమ నిర్వాహకులు,గురువులు అందరూ కూడా పిల్లలతో పాటు కూర్చుని గాయత్రి మంత్ర జపమును చేయునట్లు ఏర్పాట్లు చేసుకొనవలెను. జప సమయంలో మధ్యలో ఎవరు నిలబడరాదు. క్రమశిక్షణతో ఈ కార్యక్రమమును నిర్వహించుకొనవలెను.
- పిల్లలకు ప్రసాదమును మీ అనుకూలమును బట్టి ఏర్పాటు చేసుకొనవచ్చు.
- తండులార్చన చేసిన బియ్యమును తర్వాత వచ్చే ఆదివారం నాడు నారాయణ సేవలో కాని, శ్రీ సత్యసాయి అమృతకలశంలో కాని ఉపయోగించవచ్చు.ఈ విషయమును తండులార్చన అనంతరం పిల్లలకు, తల్లిదండ్రులకు తెలియజేయవలెను.
- మంచి కెమెరాను ఏర్పాటు చేసి 2-3 ఫోటోలను తీయించవలెను.
- స్వామి వారి ప్రతిమను/ ఫోటోను పూల మాలతో అలంకరించవలెను. పిల్లలందరికీ స్వామి వారి ఫోటోని , పేపర్ ప్లేట్స్ ని , బియ్యము (అవసరమైనచో ) ఇచ్చి ఒక వరుసలలో కూర్చోబెట్టవలెను.

**కార్యక్రమ ప్రణాళిక :**

- ఉ. గం.10.00 లకు ఖచ్చితంగా మూడు సార్లు ఓంకారమును జపించవలెను.
- జ్యోతి ప్రజ్వలనను బాలవికాస్ పిల్లల చేత గాని, తల్లిదండ్రుల చేత గాని చేయించవలెను.
- స్వామి వారి స్వరంతో ఉన్నటువంటి గాయత్రి మంత్రమును స్వామి వారి ఆడియోని ప్లే చేసి 9 సార్లు అందరూ పలుక వలెను ( ఫాలో అవ్వాలి) (Audio Enclosed)
- తర్వాత అందరూ 108 సార్లు సాయి గాయత్రి మంత్రమును జపించవలెను.
- "అసతోమా సద్గమయా" శాంతి మంత్రమును చెప్పాలి.
- అనంతరం 10 ని.లు ఎవరైనా ఒక మంచి బాలవికాస్ గురువు / సాయి భక్తులు ఎవరైనా పిల్లలకు గాయత్రి మంత్ర విశిష్టతను పిల్లలకు సోదాహరణంగా వివరించునట్లు ఒకరిని ఏర్పాటు చేయవలెను.
- ఎవరైనా పిల్లలు లేదా గురువులు లేదా తల్లిదండ్రులు ఇద్దరు లేదా ముగ్గురు గాయత్రి మంత్ర జపము యొక్క అనుభవమును అందరితో పంచుకొనవచ్చు.
- పిల్లలు అందరూ ప్రతి రోజు సాయి గాయత్రి మంత్ర జపము చేయునట్లు ప్రతిజ్ఞ చేయించవలెను. దీని వల్ల పిల్లలలో ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తి పెరుగుతుంది.
- స్వామి వారు స్వయంగా పాడిన రెండు భజనలు ప్లే చేసి అందరు పలుకవలెను.(files Enclosed)
- మంగళ హారతి – ఎవరైనా తల్లిదండ్రులు లేక బాలవికాస్ విద్యార్థి.
- సమస్త లోకా సుఖినో భవంతు - 3 సార్లు
- జై బోలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జీ కి జై.
- విభూతి మంత్రం - 3 సార్లు - విభూతి ప్రసాద వితరణ – బాల బాలికలు విడి విడిగా
- ప్రసాద వితరణ

ఈ కార్యక్రమము యొక్క నివేదికను ఈ క్రింద చూపిన విధముగా జిల్లా సమన్వయకర్తలు సేకరించి మొత్తం సంఖ్యను అదే రోజు రాత్రి గం.8-00 ల లోపల రెండు లేదా మూడు ఫోటోలతో రాష్ట్ర విద్యా విభాగ సమన్వయకర్తకు పంపవలెను.

వివరములు : 1. మొత్తం పాల్గొన్న బాలవికాస్ సెంటర్లు :

2.బాలుర సంఖ్య :

3.బాలికల సంఖ్య :

4.బాలవికాస్ గురువుల సంఖ్య :

5.సంస్థ సభ్యులు మరియు భక్తుల సంఖ్య :

6.విద్యార్థుల తల్లిదండ్రుల సంఖ్య :

7.మొత్తం పాల్గొన్న వారి సంఖ్య :

8.మొత్తం జప సంఖ్య :

సదా శ్రీ సత్య సాయి భగవానుని సేవలో

(ఆర్.లక్ష్మణరావు)
రాష్ట్ర అధ్యక్షులు,
శ్రీ సత్యసాయి సేవా సంస్థలు,
ఆంధ్రప్రదేశ్

R Lakshmana Rao - State President, SSSSO AP
9440168606
Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001.
sp.ap@ssssoindia.org
rlaxmanarao@rediffmail.com